# డాక్టరేట్

పోతరాజు క్లిష్టమైన టైటిల్ తీసుకుని రిసెర్చి వేయలేనని తెలుసుకుని, "జానపదగేయాలూ వాటి పుట్టుపూర్వోత్తరాలు" అనే టైటిల్ పెట్టుకున్నాడు. శ్రమించి, వూళ్లవెంబడితిరిగి గ్రంథాలయాలు కెలికి, డాటా కలెక్టవేసి థీసిస్‌పెట్టాడు. ఒకే ఒక యాడాదిలోపల "ఆచార్య' బిరుదు ప్రసాదించారు యూనివర్సిటీవారు. అతని ఫ్రెండు నాగయ్య. ఆదేం టైటిల్? అంతత్వరగా యెలాయిచ్చారు? అన్నిగేయలూ చదివేయిచ్చారా? అని విస్తుపోయాడు. ఇంకాతేరుకోకముందే, తెలుగుయెమ్మే అనిపించుకున్న అమ్మడ్ది, మంగళారతుల మీద రిసెర్చిచేసిందనీ, ఆర్నెల్లకే ఆచార్య బిరుదు ఆమెలాకెట్‌లో వేసుకొటమే గాక, లెటర్‌హెడ్స్ కొట్టించుకున్నదనీ, తన డిపార్టుమెంటుకి తలమానికమైందనీ విన్నాడు. షాక్‌తాకింది, స్ట్రోక్ వచ్చినట్టయిందినాగయ్యకి "పూను వృద్ధను విద్యలందే' అన్నాడు మహాకవి. అనుకుని తానూ నడుంబిగించాడు. వైజాగ్‌లో లేబర్ పరిస్థితులు అనేటైటిల్ పెట్టాడు. కొత్తగాచేరిన వుద్యోగం వెలిగిస్తూనే, పాదయాత్రచేస్తూ, గైడ్‌యింట్లో దిలారి చాకిరీచేశాడు మూడువందల పేజీలు థీసిస్‌పెట్టాడు. అట్ట కొట్టవచ్చినట్టున్నది. గిల్టు అక్షరాలూ, ఆయాసపడుతూ అయిదుపుస్తకాలు అందించాడు నాగయ్య.

ఆచార్యులేమో? థీసిస్ అయితే పెట్టావుగానీ, నాగా? బిరుదిచ్చే మహామహులని, నువేయెన్నుకుంటావా? నేపేర్కొననా? అనడిగాడు కళ్లజోడు దిద్దుకుంటూ.

మీరేమన్నండి గురూజీ! వారి సైకాలజీనాకేమి తెలుస్తుంది. అని నవ్వులు ఒలకబోశాడు నాగన్న.

గురూజీ విశాలగనవ్వి ముగ్గురి నామధేయాలు పేర్కొన్నాడు "బిరుదు ప్రదానం అనువ్యంగా కుండా వుండగలందులకు, పెద్దలను దర్శించుకొస్తే మంచిదోయ్.' యీమాట గురూజీ కళ్లద్దాల పైనించి చూశారు.

అలాగే గురూజీ! అయితే పేనెల్‌లో పెళ్లిటాపిక్ యెత్తరు గదా తలరాచుకుంటూ అడిగాడు యెత్తరు. వాళ్ళమ్మాయిలకి పెళ్లిళ్లయి తల్లులయినారు. గుటవుహామీ యిచ్చినట్టే అన్నాడు. థాంక్స్! గురూజీ. నాగన్న నిష్క్రమించాడు.

బిరుదులొసగే దైవసములను దర్శించాడు. ప్రదక్షిణలు చేశాడు. దక్షిణసహిత తాంబూలం సమర్పించాడు. లల్‌దిచెయిల్డ్ యండ్ పూది గురూ ఆ కొత్తసామెత విన్నాడు. దైవసముల మనుములను మనురాౖడను ముద్దుచేశాడు బొమ్మలు కొనిచ్చాడు మహానై వేద్యం లాగా, కుంటిసాకు చెప్పి, తంౖడి సహౖసమాస జీవి అని అందునిమిత్తమై విందు చేస్తున్నాననీ నమ్మించి, హూటల్‌డాల్ఫిన్‌లో ఘనంగా విందుయిచ్చాడు.

నెలలుగడిచినై, గురువు ఫోన్‌చేశాడు, నాగయ్య అమేషూలమీద వెళ్లి ఆయన ముందు వాలాడు.

నీకూ డాక్టరేట్ యివ్వచ్చునని శిఫారిస్ అందిందోయ్ కాని వారివి కొన్ని సందేహాలు తీర్చాలిట, వైవాపెట్టనిదీ యివ్వము అని ఫోన్ చేశారు యిద్దరు, మూడోఘయన మాత్రం

'బావుంది థీసిస్ బంగారుపతకం యివ్వచ్చు. అనిరికమెండ్ చేశాడు. వుత్తరంవచ్చింది.

దానికేమిగురూజీ! నేను నా సందేహాలు నివృత్తి చేయటానికి రెడీయేనండి, యెప్పుడు వెడతారు పైనా ఉత్సాహంగా కనిపించాడు నాగయ్య.

'సోషియాలజీలో నీవంటిచురుకైన లీడరు నేకపో పాఠం మందకొడిగా నడుస్తుంది. మరి యెల్లుండే లైనా గురువు ప్రోత్సహిస్తూ నవ్వాడు.

2

తిరుపతి విశ్వవిద్యాలయం నించి ఒక ఆచార్యుడూ, కాకతీయ సామ్రాజ్యంనించి మరోవుద్దండ పండితుడూ, మూన్నెళ్ళయినా నిండని నాగయ్యకు, బిరుదివ్వకుండా ఆపేయాలనే సదుద్దేశంతో, సోషియాలజీ ఆచార్యులు యింట విడిది చేశారు.

పై వాజరుపు కోమని, విశ్వవిద్యాలయం వారు ఒకగది కేటా యించారు వారికి. చూడముచ్చటగా తయారై, వినయ ధురీణ అనే పోజులో నిలబడి నమస్కారం చేశాడు నాగయ్య. కూచోమన్నారు ఆసీనుడైనాడు. ఇద్దరుఆచార్యులూ పరిశీలనగా చూశారు వర్సనాలిటీ బావుంది.

భైరవమూర్తిగారు, థీసిస్ పుస్తకం చూస్తూ అడిగారు

థీసిస్‌లోని విషయసేకరణ కాల్పనికంగావున్నది. వూహించి వ్రాశావా? తెలుగులోనే అడిగారు.

లేదండి వూహగాదు. స్లమ్స్‌లో దూరి, యింటింటికీ తిరిగి డేటా సేకరించాను. వైద్యుడివా? అనడిగితే వైద్యం కావాలి కాబోలనుకుని ఒక డాక్టర్ని తోడ్కొని వెళ్ళాను. సాక్ష్యం పలుకుతారండాయన నాగయ్య తెల్లని పలువరస తళతళలాడింది

నిరుద్యోగం పెరిగిపోతుంటే ధరలు చుక్కలనంటుతుంటే పేదలు పనిచేసుకుంటూ ఆనందంగా జీవిస్తున్నారు. సిద్ధాంతీకరిస్తే, సమంజసంగా వున్నదా? యేసుపాదం గారడిగాడు. యెదురుగా బల్లమీద థీసిస్ పుస్తకం తెరిచి వున్నది. ఆయన లోతుగా, దీర్ఘంగా చదివి పెద్దల మెప్పుపొంది సిద్ధాంత అనిపించుకున్నాడు.

పూలరంగడల్లే వున్న నాగయ్య బాగా శ్రమించాడాయని ఆయన సందేహం, తనకు ఆచార్యత్వం ఒక పుష్కరకాలానికి వచ్చింది

ఆనందమంటే, సుఖ జీవనం చేస్తున్నారనికాదు గురూజీ సారె, విశదంగ వ్రాసారె, అందుకే ఒక యాభై పుటలు చింపేయటానికి వీలులేక పోయింది ఆనందంగ వుంటే వారు చేసే పనులకి వారికి ఆనందం కలిగిందని అర్థం, శతకోటి దరిద్రాలకి అనంతకోటి వుపాయాలన్వేషిస్తు ఆనందం పొందుతున్నారు ఆనందమనేది కేవలం డబ్బువల్లే రాదంటి, కవియేమని విస్తుపోయాడూ? దేవుడిమేరు పర్వతాన్నెందుకు సృష్టించాడు? తృప్తినెరుగనివాడు కొండంతబంగారమున్నా తృప్తిపడడు, తృప్తి గలవాడికి బంగారుకొండక్కర్లేదు

బాగా వున్నవారికి యెదుటివారిని కించపరచటం వల్లా కొంతమందికి తరుచూ అసత్యమాడుటవల్లా, ఆనందం కలుగుతుంది గమనించితే కొందరికి దొంగతనం చేయనిదీ ఆనందం కలగదని తెలుస్తుంది, లేకకాదు తలవంచిచెపుతూ రెప్పలు పైకెత్తి ఆచార్యులను చూసి, కోపం రాలేదని గ్రహించి దృష్టిదింపేశాడు

మెచ్చినట్టు కనిపిస్తే డాక్టరేటు వూడపిక్కుంటాడేమోనని, నవ్వు నణచిపెట్టారిద్దరాచార్యులు,

నాగయ్య వారి లేనగవు చూడనే చూశాడు.

కొందరు పనివారు పార్ట్‌టైమ్ జాబ్‌లో కుదురుకుని, నేర్పుగ కుటుంబ సభ్యులంతా వేరే పనులలో ఇరుక్కుని వదీ, వరకా యివ్వచ్చని వొప్పందం చేసుకుంటారుట, కుటుంబ సభ్యుని తిట్టినా, కొట్టినా కుటుంబ సభ్యులంతా దుడ్డు కర్రలు పట్టుకుని దౌర్జన్యము చేయటానికి భయంలేదు అని యజమానికి క్రియారూపంలో చూపుతారుట, దాంతో ఆనందం కలుగుతుందిట అందరూ ఒకే ఇంట్లో కుదురుకుంటే అదిట సౌలభ్యం, విడివిడిగ తలొక యింటిలో కుదిరితే యేమి తప్పు జరిగిందో తెలిసేలాగ కుటుంబసభ్యుడిని జైల్లోకి తోసేస్తారుట మరింక పోలీసుబాబుకి యినాములిస్తుండవలసిందేట అది డేంజర్, అని చెపుతూ నవ్వాదండి వొకరు, అని తాను నవ్వులొలకబోశాడు నాగయ్య.

స్టాప్ అన్నట్లు ఆచార్యుడు ముద్రపట్టాడు.

ఒకే మనిషి ఐదారిళ్ళల్లో పనిచేస్తు కుట్టుమిషన్ వాడటం కుట్టటం నేర్పుతూ మెట్రిక్కి అప్పియరయిందని వ్రాస్తే కథ

అల్లావు అనుకోక, డేటా కలెక్ట్ చేశావని నమ్మినా, పని నేర్పించకపోతే డిస్మిస్ చేయరూ? శివమూర్తిగారు సందేహం వెలిబుచ్చారు, ఆయన ఎప్పుడూ పనివాళ్ళ విషయంలో జోక్యం కల్పించుకోడు, ఆ తలనెప్పి వచ్చే పనిని భార్యకే వదిలేస్తాడు, కిరాణా తెచ్చి, లెక్క చూపించటంతో తనభావతు వచ్చిందట, ఆ తప్పు చాలక అప్పుగూడా అడిగిందట. భార్యా, పనిమనిషి శిగపట్ల గోత్రం వరకూ వెళ్లారు. అంప్లిఫయర్ లేకుండానె తనకు వినపడేట్టు ఘర్షణపడ్డారు. భార్యావచ్చి చేతులు ధాటీగా తిప్పుతూ యేదో అన్నది. పొట్టిగా పీలగా వుండే భార్యారత్నం చిన్న మూతిలోంచి యింత ధ్వని యింత స్పీడుగా యెలా వచ్చిందా అని వింత గలిగిందాయనకు.

దాన్నిప్పుడే నా యెదుటే డిస్మిస్ చేయకపోతే మీరే వండుకుంటూ పిల్లల్ని సాక్కోవాలి. మా నాన్న పోయి నప్పుడు, మీరు మంచానపడి వున్నారని వెళ్ళలేదు, రేపి మా నాన్న యేడూరి వెళ్తాను అని అరిచింది.

కానీ పనిమనిషి వర్షన్ విందామంటే, ఆమె లోనికి వచ్చి తన నిర్దోషిత్వాన్ని నిరూపించలేదు.

విధిలేనట్లు దొడ్లోకి వెళ్ళి చూస్తే, పనిమనిషి అనే ప్రతి పక్షి చంకలో చిన్నిబిడ్డ తలవంచి తల్లి రొమ్ము చీకుతున్నాడు. తల్లి పసుపుతాడు వాడిచేతికాధారం, దోషి నెత్తిన దయ్యమంత నీళ్ళబిందె కంటబడింది, నీరు బంద్ ఆరోజు.

ఆచార్యుడు నీరుకారిపోయాడు, పీక్కుపోయిన మొహం, వెన్ను కంటుకున్న పొట్టా, చిరిగి మాసిన చీరా చూడలేక ఆచా

ర్యుడు జీతంతో పది పర్సెంట్ బోనస్ గూడా జతచేసి యిచ్చే శాడు, వస్తు తారీకు యింకా ఇరవై రోజులుంది.

మరొకచోట పని చూసుకో, పక్కింటాయన రోజూ అడుగుతున్నాడు. పనిచేసిపెట్టేవారు లేరుట సైగ చేశాడు.

హవ్వ! అని భార్య నోటిమీద చెయ్యివేసుకున్నది.

పనిమనిషేమో నెత్తిమీద అంతబరువున్నా తల తాటిం చింది, చేతులో నోట్లు చూసింది.

ఈ డబ్బు నువ్వే అప్పుగా యివ్వచ్చుగా, నే సేయ నన్నానా? కూట్లో దుమ్ముకొట్టావే అన్నది యజమానురాలితో, పక్కింటి సంగ తెవడికి తెల్దూ? సేస్తా వుండూ తోలిందిస్తామని, నెలైనా పైసా రాల్చరు, మరో మడిసిసెట్టుకోమను, డబ్బు చూసుకుంటూ వెళ్ళింది.

ఆచార్యుడు తనగదిలో దూరి గుండెమీద రాచుకున్నాడు, అది ఆయన అనుభవం.

అది వూహాగానం కాదండి గురూజీ! వాస్తవం ఒకవర్కరు ఒక పెద్దిల్లు కుదుర్చుకుంటుండట, అళ్లని అస్తమానం అప్పు అడిగా మరేదైనా అడిగినా తీసేస్తారుట జీతం ముందొత్తిగా తల్లిదండ్రులు లాక్కుంటారుట. దానికి పాకెట్ మనీవుండదుట అందుకని, పావుగంటా, అరగంటా పనిచేసేట్టు మరోనాలు గిళ్లలో కుదురుతుందిట తనకు వీలున్న టైమ్‌లోనే వెళ్తుందిట. వాళ్ళింట్లో చేసిరా. అని అరిస్తే, వాళ్ళుతీసేసినారు అని నవ్వు తుందిట మరి ఒంటిగంటకే వస్తేయెలా? అనడిగితే, అరింటికి యెళ్ళకపోతే సిపిరి తిరగేస్తారు తిడ్తారు అని నవ్వి పనిచేసి

మూడున్నరకి మాటనీకి వెళ్తుందిట మొత్తం మీద యెవరికీ పని సరిగా అందించక, ఫ్రీడమ్ కాపాడుకుంటూ ఆనందిస్తుందిట యేయింటివారు అప్పు పెడతారో, అడిగినవిస్తారో వారికి బాగాపని చేసిపెడుతుందిట. మోసం తెలిసి నలుగురూ మానిపిస్తే, పెద్దిల్లు నికరాదాయమిస్తుందిట అళ్ళు పని పెంచేస్తే నానువరీక్షరాయాలి. నాసదువు పాడౌతుంది. అనిదౌడు తీస్తుందిట పరీక్షలు వ్రాసి యికిలిస్తు వెళ్ళివసంతాచేస్తుందిట ఆపరీక్ష యెన్నాళ్ళకీపాసు కాదు. పెద్దిల్లూ ప్రాణంచాలికొచ్చి తీసేసి మరోక పనిమనిషిని యేర్పాటు చేసుకుంటే, యీ పాత అమ్మాయి బీటువేసి, ఆ కొత్త పనిమనిషితో, 'నాకిదిచ్చేవారు, అదిచ్చేవారు, నువు అడుగు నీకూ యిస్తారు' అని యివ్వనివి గూడా యిచ్చారని పురెక్కిస్తుందిట. దానితో కొత్తమ్మాయి, 'దానికిచ్చినవన్నీ నాకూ యివ్వాలి' అని పని దొంగ అవుతుందిట, ఇద్దరు చెలికత్తెలూ, నవ్వుకుంటూ సినిమాకెళ్తూ హైకాస్ వాళ్ళ రోగాలు కుదురుస్తున్నామని వూసులాడుకుంటూ ఆనందిస్తారుట, చేతులో డబ్బు లేకపోయినా యెంతగా ఆనందిస్తున్నారా చూశావా? పరీక్ష కెళ్తుందని వ్రాశానుగాని గట్టెక్కిందని వ్రాయలేదే. ఇంటివారి పిల్లల పుస్తకాలు చదివి, క్వశ్చన్ పేపర్స్ అడిగి తీసుకుని ఆన్సర్లు చెప్పమని బైహార్ట్ చేస్తుందిట, కళ్ళజోడూ, రిస్టువాచీ, హైహీల్సూ ధరించి, మేలుగుడ్డరేసుకుని మేకప్ అయి పరీక్ష హాల్లోకెళ్తుంది, అందరిలోపాటూ వ్రాస్తుంది.

పనిలో కుర్రాళ్ళని పెట్టుకోరా? ఆచార్యుడు బ్రేక్ వేశాడు నాగయ్య అభినయం గూడా వినోదమిచ్చింది.

ఆయ్యో గురువర్యా! కుర్రాళ్ళమీదా డాటా కలెక్ట్ చేశానే. వారి డేటా వారికే కాక మనకూ ఆనందమిస్తుంది.

కుఱ్ఱాడి తండ్రి వచ్చి యజమానితో,

కుర్రోణ్ణి తాకట్టెట్టుకుని, నాలుగేలప్పీయండిబాబూ! కూతురి పెళ్ళి నిఒద్ది చేస్తిని. అల్లుడు జాబ్‌లోకెళ్ళి పోనాడు. కుల పెద్దలే మెచ్చిరి. నా కుఱ్ఱోడు నమ్మకంగా చేస్తాదు ఒళ్లు దాచుకోడు. అప్పు తీరేవరకూ కుర్రోడి జీతమడగను బాబూ. అని దీనాలాపాలాడాడుట టిప్పు సుల్తానంతటిపాడు పన్నెండు లక్షలకి తన యిద్దరు కొడుకులను తెల్లవారికి తాకట్టు పెట్టాడు. అనుకొని పిల్ల పెళ్లికని అడుగుతున్నాడని యజమాని డబ్బు నందించాడు, అయప్పు తీరేలోపల కుర్రోడు పెద్దోడై మేజరై పక్కింట్లో పనిపిల్లను సిన్మాలో చేర్పిస్తానని నమ్మించి లేవదీసు కుపోయి బ్రిహ్మానందం పొందాడుట,

యజమాని, నయమే నా కూతుర్ని లేవదీసుకు పోలేదని సరిపెట్టుకున్నాడుట.

కుఱ్ఱోడి తండ్రీ కొడుకు ప్రతాపంవిని అనందంతో వచ్చి చేతులు నలుపుకొంటూ,

మరొక కొడుకు యెదీగివచ్చాడు బాబూ; అన్ని పనులు చేస్తాడు, అమ్మగారు చేసుకోలేరు, యీడ్ని పనిలో యెట్టుకోండ అనీ దణ్ణాలు పెట్టాడట,

యేసుపాదం గారికి తన ఎక్స్‌పీరియన్సు గుర్తువచ్చి నవ్వుని గుబురు మీసాల చాటున దాచారు అయినను డాక్టరేట్‌ని యింకొంచెంసేపు ఆపాలని అడిగేరు.

బి. సి ల మీదా, నాన్ బ్రామిన్స్ మీదా పరిశోధన జరిపావు, బ్రామిన్స్ నిజాయితీపరులని వారిమీద రిసెర్చ్ చేయ

లేదు, అంతేనా? పరిశోధన వివక్షత లేకుండానే చేస్తేనే ఆచార్యుడౌతాడు.

ఆచార్యుని వాక్యం పూర్తౌతుండగానే, నాగయ్య యెర్రి తాచులాగా సర్రున లేచి నిలబడ్డాడు. పడగ ఆడిస్తున్నట్టు చేయీ తలా తిప్పుతూ అన్నాడు.

అయ్యో! ఆచార్యవర్యా! నాకు స్వపరభేదం లేదు, వర్ణభేదం తుంగలో తొక్కి అందరిమీదా రిసెర్చ్ చేశాను, ఆ టాపిక్ చివరిపేజీల్లో క్లుప్తంగా వ్రాశానండి, ఇప్పటికే మూడువందల పేజీల సిద్ధాంతమయింది, ఇంకా నే కలెక్ట్ చేసిన డాటా అంతా విశదీకరిస్తు పోతే ఆరువందల పేజీలవరకు పాకుతుంది ఆచార్యా! చిత్తు వేయి పేజీలపైనే అయిందండి. కుదించి సిద్ధాంతీకరించేప్పటికి హతమారింది గురూ పేజీకి యిరవై మూడు లైన్లకంటె మించరాదై పాయె, చిత్రాలుండాలి, రిమార్కులకని నాల్గు అంచులా స్థలం వదలాలి. అసలు యిబ్బంది సోది వినటంతో మొదలౌతుందండి అంటూనే పాంటు జేబులోంచి కాగితాలు బొత్తులు తీసి యెదుటి బల్లమీదుంచాడు నాగయ్య.

చదవగలరా? విసుగెత్తదూ, పోనీండి, కట్టె కొట్టె తెచ్చె అని మూడు ముక్కల్లో చెప్తా, హైక్లాస్‌లో స్కిల్డ్ లేబరు విశదీకరిస్తున్నా, ఒకబ్బాయి వారాలకి కుదిరి, బ్రాహ్మిన్ గనక, హెల్పరుగా, నౌకరుగా గూడా పని అందుకుంటున్నాడని, నెలకు వందజీతం యేర్పాటు చేశారుట, కనీస వేతనం నాలుగొందలని వారాలబ్బాయికి తెలుసుట. తక్కిన మూడొందలు, యెలా లాగగలిగేవాడో వివరిస్తుంటే, నేను చెవులప్పగించానండి చెయ్యను అనడుట, యెదురాడడుట, ఒక్కొ నెలలో, అదృష్టం

వరిస్తే రిచ్‌గెస్టు వస్తే, వాడి సేవలో తనకు రావాల్సింది తేలిగ్గా కళ్ళ జూస్తాడుట వారాలబ్బాయి. వినగలను అంటే చెప్తా, అతని ధనార్జనా పద్ధతులు మంచి పదాలు వాడుతూ చెప్పాలంటే తలప్రాణం తోకకి వస్తుందండి, చేతివాటమే గాదూ, బజారు పని తగిలిస్తే బిల్ పెద్దది చేయుటమే గాదూ. దళాలిలాగా గూడా నెగ్గుకొచ్చాడటండీ, యజమానురాలికే అప్పు యిచ్చి ఆదుకోగలిగాడట, స్మగ్లర్స్‌తో దోస్తీ అని వెలిగే కళ్ళతో చెప్తుంటే, 'అదంతా అవినీతీ, అధర్మం, అన్యాయం కాదటోయీ?' అన్నానండి.

అయిపోయుంది సార్, వారాలు కుదుర్చుకునే బియె. ఫైనల్స్‌కు కూచోబోతున్నా సార్! యెల్లైసీలో జాబ్ యిప్పిస్తానన్నారు ఒక వారం అన్నంపెట్టే యజమాని. దాంతో జాయిన్ కాగానే యీ తప్పుడు పన్లన్నీ ఆపేస్తానండి, ఆ జాబ్‌లో చాలా సౌకర్యాలున్నాయండి, మీ పాదాల ఆన, అని నా పాదాలకు నిజంగా మొక్కాడండి ఆ గడసరి వారాలబ్బాయి. నాగయ్య కూచుని నవ్వు కానరాకుండా కర్చీఫ్‌తో మొహమంతా అద్దుకుంటూ తల వంచాడు.

ఆచార్యులిద్దరూ ఒకరి మొహం ఒకరు చూసుకున్నారు. అతన్ని చూశారు, అతను తలెత్తాడు.

ఘట్టివాడవే, చాలా పరిశోధించావు, డల్‌గా లేకుండా యింటరెస్టింగా వున్నది థీసిస్, నువ్వు మా రాశిలోకి రావచ్చు అని లేచారు.

దణ్ణం పెడుతూ లేచాడు నాగయ్య, వారిని పోనిచ్చి, నవ్వుకుంటూ వారివెనక నడిచాడు.